కిరణ్ టైప్ ఇన్స్టిట్యూట్

విష్ణు షోడశనామ స్తోత్రమ్

- భావార్థముతో -

శ్రీరస్తు

శుభమస్తు



అవిఘ్నమస్తు

సేకరణ: కిరణ్ టైప్ ఇనిస్టిట్యూట్, 41-1/8-13A.,
గౌతమీనగర్,3వ లైను, కృష్ణలంక, విజయవాడ-520 013.
https://madhirafamily.wordpress.com/

Kiron Type Institute

కిరణ్ టైప్ ఇన్‌స్టిట్యూట్

కిరణ్ టైప్ ఇన్‌స్టిట్యూట్
Kiron Type Institute
Kiron Type Institute

కిరణ్ టైప్ ఇన్‌స్టిట్యూట్

- శ్రీ విష్ణోః షోడశనామ స్తోత్రమ్ -

ఔషధే చింతయేద్ విష్ణుం । భోజనే చ జనార్ధనం ।

శయనే పద్మనాభం చ । వివాహే చ ప్రజాపతిం ॥

యుద్ధే చక్రధరం దేవం । ప్రవాసే చ త్రివిక్రమం ।

నారాయణం తనుత్యాగే । శ్రీధరం ప్రియసంగమే ॥

దుస్స్వప్నే స్మర గోవిందం । సంకటే మధుసూదనం ।

కాననే నారశింహం చ । పావకే జలశాయినం ॥

జలమధ్యే వరాహం చ । పర్వతే రఘునందనం ।

గమనే వామనం చైవ । సర్వకాలేషు మాధవం ॥

షోడశైతాని నామాని ప్రాతరుధాయ యఃపఠేత్ ।

సర్వపాపవినిర్ముక్తో విష్ణులోకే మహీయతే ॥

01. ఔషదం సేవించునపుడు విష్ణువును స్మరించాలి. అలాగే విష్ణువును 02. భుజించే సమయంలో జనార్ధనునిగా, 03. నిద్రించే సమయంలో పద్మనాభునిగా, 04. వివాహ సమయంలో ప్రజాపతిగా, 05. కష్టమైన కార్యములలో విజయం సిద్ధించుటకు చక్రధరునిగా, 06. ప్రయాణ సమయంలో త్రివిక్రమునిగా, 07. మరణ సమయంలో నారాయణునిగా, 08. ప్రియమైన వ్యక్తులను కలిసినప్పుడు శ్రీధరునిగా, 09. పీడకలలు వచ్చినప్పుడు గోవిందునిగా, 10. ఆపద సమయాలలో మధుసూదనునిగా, 11. అడవుల యందు, నిర్జన ప్రదేశాలలో నరశింహునిగా, 12. అగ్ని ప్రమాద సమయాలలో

Kiron Type Institute
Kiron Type Institute

జలశాయి గా, 13. ప్రమాద సమయాలలో వరాహమూర్తిగా, 14. పర్వతము లందు చిక్కుకొన్నప్పుడు రఘునందననిగా, 15. బయట ప్రదేశాలలో వామనునిగా, 16. సర్వకాలములలో సర్వకార్యములు చేయునప్పుడు మాధవునిగా భావించి స్మరిస్తూ వుండాలి.

ప్రాతఃకాలమునందు ప్రతిదినం ఈ 16 నామాల స్తోత్రం పఠించిన, వారి సర్వ పాపములు నశించి విష్ణులోకము చేరుకొందురు.

16 నామములకు అర్ధము

01.	విష్ణువు	=	అంతటా వ్యాపించినవాడు.
02.	జనార్ధన	=	దుష్టులను శిక్షించువాడు.
03.	పద్మనాభుడు	=	నాభి యందు పద్మము గలవాడు.
04.	ప్రజాపతి	=	ప్రజలలో ముఖ్యమైనవాడు.
05.	చక్రధరుడు	=	సుదర్శన చక్రము ఆయుధముగా గలవాడు.
06.	త్రివిక్రముడు	=	ప్రపంచమును మూడు అంగలలో కొలచినవాడు.
07.	నారాయణుడు	=	సృష్టిలోని ప్రతి జీవిలో విలసిల్లువాడు.
08.	శ్రీధరుడు	=	వక్షస్థలమందు లక్ష్మీదేవికి స్థానము నొసగినవాడు.
09.	గోవిందుడు	=	వేదములచే చేరదగినవాడు.
10.	మధుసూదనుడు	=	మధువు అను రాక్షసుని సంహరించినవాడు.
11.	నారశింహుడు	=	నరుడు, సింహము కలసిన రూపముతో అవతరించినవాడు
12.	జలశాయిన	=	జలముపై శయనించువాడు.
13.	వరాహ	=	వరాహ రూపముతో అవతరించినవాడు.
14.	రఘునందన	=	రఘువంశ లలాముడైన శ్రీరాముడు.
15.	వామనుడు	=	పొట్టివాడుగా వామనుడుగా అవతరించినవాడు.
16.	మాధవుడు	=	అంతటకూ ప్రభువైన వాడు.

– – – = = = – – –

కిరణ్ టైప్ ఇన్‌స్టిట్యూట్

కిరణ్ టైప్ ఇన్‌స్టిట్యూట్
Kiron Type Institute
Kiron Type Institute

కిరణ్ టైప్ ఇన్స్టిట్యూట్



(ఎక్కడైనా తప్పులు ఉంటే సహృదయంతో తెలియజేయవలసినదిగా మనవి.-944 044 9650, 994 994 1430)

Kiron Type Institute